

# జాసూసీ 3

**సుగుణ**

**"ఇంటికా, క్లబ్‌కా?" అన్నాను.**

**"క్లబ్‌కే", అన్నాడు జావెద్.**

**"చాలా అలసి పోయినట్లున్నావు. ఇంటికెళ్ళి రిఫ్రెష్ అయి వెళ్తే బాగుంటుందేమో!" అన్నానే కాని, కారు పార్కింగ్ లాట్ నుంచి తీసి, బీచ్ రోడ్డు వైపే మళ్ళించాను.**

జావెద్ కారులో కూర్చుని కోటు తీసేసి, వెనక సీటులోని టీషర్ట్ వేసుకున్నాడు. దాని మీద కూడా 'జాసూసీ 2' అని నా టీషర్ట్ మీద వున్నట్టే ప్రింట్ చేసివుంది. అదే మా క్లబ్ పేరు. ఈ టీ షర్ట్స్ ప్రత్యేకంగా మా క్లబ్ కోసం తయారుచేయించుకున్నాం. జావెద్ వాటిని 'థింక్ షర్ట్స్' అంటాడు. మేమంతా ఆరుగురం మెంబర్లం. జావెద్, జాహ్నవి (నేను), సూరజ్, సూర్యప్రభా, సీతాపతీ, సీమ. జావెద్ నేనూ డాక్టర్లం, భార్యాభర్తలం. సూరజ్, సూర్యప్రభా కంప్యూటర్ ఇంజనీర్లూ, భార్యాభర్తలూనూ. సీతాపతీ, సీమా కూడా భార్యాభర్తలే. ఆంధ్రా యూనివర్సిటీలో ఇంగ్లీషు ప్రొఫెసర్లు. మా ముగ్గురు కపుల్స్ మొదటి అక్షరాలు కలిపి, ఒక్కొక్క అక్షరం రెండుసార్లు వచ్చిందని, 'జాసూసీ టు ద పవర్ ఆఫ్ టూ' అని పేరు పెట్టింది జావెదే. మా క్లబ్ ఏక్టివిటీ ఏమిటంటే, ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా కలుసుకోవడం, ఏదో ఒక సబ్జక్టు తీసుకుని, దాన్ని ఒక కథలాగా అల్లి, అందులోని మానవసంబంధాలూ, కొన్ని వూహకందని ఆలోచనా క్రమాలూ, మొదలైనవి సమన్వయం చేసి, వివిధ రకాల ముగింపులు సూచించటం. ఆ తర్వాత, ఎవరి వెర్షన్ అందరికీ నచ్చుతుందో, వాళ్లు మిగిలిన వాళ్ళకి డిన్నర్ ఇవ్వాలి. ఆ డిన్నర్ కూడా మా మూడ్‌ని బట్టి వుంటుంది. ఒకోసారి, ఏ గ్రాండ్ బే హోటలుకో వెళ్ళి, ఫాయర్‌లో ఫౌంటెన్ చుట్టూవున్న న్యూడ్ స్టేట్యూస్‌ని కళ్లార్పకుండా చూడ్డం. మేమంతా అలా పల్లెటూరి బైతుల్లా వాటిని చూస్తుంటే, మిగతా గెస్ట్‌లు మమ్మల్ని వింతగా చూడ్డం, తర్వాత డిన్నర్ తింటున్నంతసేపూ వాళ్ళ హావభావాలన్నీ గుర్తుచేసుకుని, పడీపడీ నవ్వుకోవడం. హోటల్ మేనేజ్‌మెంట్‌కి ఇదంతా పరిచితమే కనుక వాళ్ళూ మా తోటి మా సరదా పంచుకోవడం లేదా, అలా అక్కడికక్కడే బీచ్‌రోడ్డు మీద ఓ చివర్నించి ఇంకో చివర దాకా నడుస్తూ, దారి పొడుగునా కనిపించిన చెత్తంతా కొనుక్కు తిని, తర్వాత, రాత్రి చాలాసేపు వెన్నెల్లో, ఇసుకలో కూర్చుని, కెరటాలు ఎగిసిపడుతుంటే, మేం కూడా వాటితో ఎగిరెగిరిపడ్డం. మా ఎంజాయ్‌మెంట్‌కి పరిధే లేదు. మా దగ్గరతనానికి దూరమూ లేదు.

జావెద్ హార్ట్ సర్జన్. ఈ ఆదివారం ఎమర్జన్సీస్‌కి ఎటెండవాలని, హాస్పటల్‌కి కారు తీసుకురమ్మని నాకు చెప్పేసి, హడావిడిగా

వెళ్ళిపోయాడు. నేను అబ్సెస్ట్రీషియన్ని. పిల్లలె వరూ ఈ ఆదివారం పుట్టకూడదనుకుని కూడ బలుక్కున్నారేమో, నాకేం ఎవర్జన్సీలు లేక, నాలుగవగానే, జావెద్‌ని తీసుకురావడానికి హాస్పిటల్‌కి వెళ్లాను.


మా 'జాసూసీ' మీటింగ్ ప్లేసు, బీచ్ రోడ్డులో, మొత్తం ఒకటే హాలూ, కిచెనెట్, బాత్రూం సదుపాయాలతో జావెద్ కట్టించిన ఫ్లాట్. మేమిద్దరమూ. అక్కడికి చేరేసరికి, మిగతా నలుగురూ అప్పటికే వచ్చేసి, కాఫీ డికాక్షన్ వేస్తూ, సాండ్ విచస్ కట్ చేస్తూ, పనుల్లో మునిగిపోయున్నారు.

"ఇవాళ నేను అయిదుగురు మేల్ పేషెంట్లని ట్రీట్ చేసాను. కొంతమంది బతికారు. కొంతమంది చనిపోయారు. ఎవరు, ఎందుకు, చనిపోయారో, ఎవరు, ఎందుకు బతికారో ఎమోషనల్ రీజనింగ్‌తో చెప్పాల్సి వుంటుంది. క్లినికల్ కారణాలు చెప్పకూడదు, తెలిసినాకూడా," అన్నాడు జావెద్ నా వైపు ప్రత్యేకించి చూస్తూ నేను బుద్ధిగా తలూపాను.

ప్రాబ్లెమ్స్ ఇవ్వడం ఎప్పుడూ జావెద్ పనే. అతని బుద్ధి కుశలత చాలా నిశితమైనది. టేబిల్ మీదున్న ఛీజ్‌స్లైస్ నోట్లో వేసుకుంటూ, "నేను చెప్పబోయే ప్రతి ఒక్క కేసూ ఒక్కొక్క స్త్రీవల్ల ప్రభావితమైవుంది. మీ జాసూసీ వుపయోగించి, ఆ ఏస్పెక్ట్ ఎనలైజ్ చేసి, అప్పుడు సమాధానం ఇవ్వాలి. ఒక్కొక్కరూ ఒక్కొక్క కేసు తీసుకుంటే చాలు", అన్నాడు జావెద్.

అంతా రెప్పవాల్చకుండా జావెద్‌ని చూస్తూ వినసాగాం. జావెద్ కథనంలో ఏ ఒక్క పదం సరిగా వినకపోయినా, కీలకమైన అంశాన్ని మిస్ అయిపోతాం.

"మొదటి కేసు ప్రఖ్యాత గాయని అరుంధతీ దేవి భర్త మధుబాబుది. హార్ట్ ఎటాక్‌తో హాస్పిటల్లో జాయినయి నాలుగు రోజులయింది. కండిషన్ సీరియస్‌గానే వుంది. ఏ నిముషాన తిరగబెడుతుందోనని ఐ.సీ.యూ. లోనే వుంచాం. అరుంధతీదేవి ప్రోగ్రాములన్నీ కేన్సిల్ చేసుకుని, శ్రద్ధగా, అసౌకర్యాలేవీ లెక్క చేయకుండా, బయట బెంచ్‌మీద కూర్చుని, ఎటెండవుతోంది. మధు ఎప్పుడూ జబ్బు మనిషే. అవన్నీ కప్పిపెట్టి, మధు అక్క లలిత, అరుంధతిని వెదికిపట్టుకుని పెళ్ళి చేసింది.



## చిదంబర రహస్యం - 786

**బ**హుముఖ ప్రజ్ఞశాలి, సంస్కృత పండితులు, వైద్యులు అయిన డా. జైనుద్దీన్, భారతీయ ముస్లిములు అత్యంత పవిత్రంగా భావించే 786 సంఖ్యకు సంబంధించిన చిదంబర రహస్యం గురించి, ఒక పరిశోధనాత్మక గ్రంథం రచించారు. శైవం యొక్క మరో అద్భుత రూపమే ఇస్లాం అంటారీయన. చిదంబరంలోగల నటరాజ స్వామికి, ఇస్లామ్‌లో 786 సంఖ్యకు అవినాభావ సంబంధముందంటూ ఈ పుస్తకంలో వ్రాసారు.

ఈ పుస్తకాన్ని భారత ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి ఆ మధ్య చెన్నై వచ్చినపుడు రాజ్‌భవన్‌లో ఆవిష్కరించారు. మొదటి ప్రతిని మాజీ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పి.ఎస్. మిశ్రాకు అందజేసారు.

ప్రముఖ వైద్యునిగా, రచయితగా పేరొందిన శ్రీ జైనుద్దీన్ గార్ని చెన్నైలో (044) 28470112 ద్వారా కలసిగానీ, లేదా 135 డా. నటేశన్ రోడ్, ట్రిప్లికేన్, చెన్నై - 600 005కి వ్రాసి గాని వివరాలను పొందవచ్చు.

లలిత మెడిసిన్‌లో నా సీనియర్. అందుకే నాకీ విషయం తెలుసు. అరుంధతి తన సంపాదన మీదే, ఇద్దరు కొడుకుల్నీ చదివించి, పెళ్ళిళ్ళు చేసి, స్టేట్స్‌లో స్థిరపరిచింది. ఎప్పుడైనా వాళ్ళ దగ్గర నాలుగు రోజులు గడిపి వద్దామంటే ఈ మధు ఒక పెద్ద ప్రతిబంధకం. ఒక దాని మీద ఒకటి ఏవో జబ్బులు తెచ్చుకుంటూ, భార్యని కంటిముందునుండి కదలనీయడు. ఎప్పుడూ వుద్యోగం చేయలేదు. పైసా సంపాదించాలేదు, అనారోగ్యం వల్ల."

"ఇక రెండో కేసు, ఉషాపాటిల్ భర్త సుబ్బారావుది. వీళ్ళది ప్రేమ వివాహం. ఉషా అహ్మదాబాదులో మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్. సుబ్బారావు గ్లోబ్‌ట్రేడింగ్ బిజినెస్‌మేన్. విశాఖ పట్నంకి వాళ్ళ తమ్ముడి కుటుంబాన్ని చూడ్డానికి వచ్చాడు. అతనికి చాలా రోజులనుంచీ తెలిసిన నిజం ఏమిటంటే, ఉష తన కొలీగ్ గురుభజన్ సింగ్‌తో ఎఫైర్ సాగిస్తోందని. ఇన్నాళ్ళూ దాచగలిగినా, ఇప్పుడు తమ్ముడి కుటుంబం బాధపడుతూ 'ఏమిటిలా' అని అడిగేసరికి, తట్టుకోలేక ఎటాక్ తెచ్చుకున్నాడు. రెండు రోజులయింది. హాస్పిటల్లో చేరి".

"హరనాథరావుది మూడో కేసు. హరనాథ్ ఐ.టి.సి.లో చాలా పెద్ద పోస్టులో రిటైర్ అయ్యాడు. బోలెడు డబ్బు సంపాదించాడు. వింధ్యని ఏరీకోరి పెళ్ళిచేసుకున్నాడు. ఆవిడకి తన అందాన్ని చూసుకుని మురిసిపోవడానికి ఎంత టైమూ చాలదు. తనకున్న సంపదంతా చూపించుకోడానికి, పట్టు చీరలు కట్టుకుని, మోచేతి వరకూ బంగారం గాజులు దిగేసుకుని, వూళ్ళన్నీ చక్కబెట్టి వస్తూ వుంటుంది. మొగుడిని పట్టించుకోదు. ఒకతే కూతురు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. తండ్రిని కనిపెట్టుకునివుండేది. మొన్నీ మధ్యనే పెళ్ళి చేసుకుని స్టేట్స్‌లో

ఇంటింటి పజ్యాలు

ఆరుద్ర



బాలానందం

**దమ్మిడీలు, చెరుకు ముక్కలూ, రేగుపళ్ళు**
**తలమీంచి పోసినప్పుడు భోగిపళ్ళు**
**ఎగిరి వేసేవాళ్ళం మా చిన్నప్పుడు గెంతులు**
**ఏరుకోడానికి అణాలో పన్నెండో వంతులు**



**నయాపైసలు కాక పళ్ళు ఏరడమే నేటి పిల్లలకు సర్దా**
**నయాపైసలు పుచ్చుకోమంటే బిచ్చ గాళ్ళకైనా నామర్దా** ✳

సెటిలయిపోయింది. రిటైరయినప్పటినుండీ హరనాథ్‌కి ఏదో బెంగ. ఆరోగ్యం పూర్తిగా చెడింది. కలకత్తాలో ఓ కాన్ఫరెన్సులో అతనితో నాకు పరిచయమయింది. చాలా సరదా అయిన మనిషి. ఈ మధ్యే వైజాగ్‌లో స్థిర పడ్డాడు. నా దగ్గరకి చెకప్‌కి వస్తూ వుంటాడు. నిన్ననే అటాక్ వస్తే, అతని బాబాయిగారు హాస్పిటల్లో చేర్చారు. భార్య ఉదయమే ఏలూరు నుంచి రైలు దిగి, తిన్నగా హాస్పిటల్‌కి వచ్చేసింది. గాభరాపడుతూ."

"నాలుగో కేసు కాస్త కాంప్లికేటెడ్. వచ్చినాయన ఏభైయ్యేళ్ళుగా కథలూ అవీ రాస్తున్న పేరుపొందిన రచయిత, రాయప్రోలు రామరాజు. రారాజు అని కలం పేరు. ఆయన్ని ఎరగని వాళ్ళు లేరీ వూళ్లో." భార్య జబ్బు మనిషి. చాలా ఏళ్ళగా కీళ్ళవాతంతో బాధపడు తోంది. విపరీతంగా ఒళ్ళు పెరిగిపోయి, తరుచూ గుండె నొప్పి అని హాస్పిటల్‌కి వస్తుంది. రారాజు గారు ఆవిడకి ఏమాత్రం బాధ కలిగినా భరించలేదు. బోలెడు డబ్బు ఖర్చుపెట్టి వైద్యం చేయిస్తాడు. నేను జబ్బేం పెద్దగా లేకపోయినా, ఆవిడ తృప్తికోసం డైవోర్స్ తీసుకుని వెళ్ళిపోయి పదేళ్లయింది. ఇప్పుడున్న స్త్రీతో సంబంధం లీగలైజ్ చేసుకుని రెండేళ్లయిందిట."

"ఆవిడా ఇండియాలో లేదిప్పుడు. చెల్లెల్ని విజిట్ చేయడానికి ఆస్ట్రేలియా వెళ్ళిందిట."

"ఇదంతా ఎలా తెలిసింది నీకు?" అన్నాడు సూరజ్.

"పోర్ట్ ఎంప్లాయి చెప్పాడు. ఇప్పుడు ప్రాబ్లం ఏమిటంటే, అతను కొన్నాళ్ళు రెస్ట్‌గా వుండాలి. ట్రావెల్ చేయకూడదు. హాస్పిటల్లో రూమ్స్ లేవు. ఈ పరిస్థితిలో, ఎవరో వెల్‌విషర్, అతనికీ తెలియదు ఎవరో. ఒక చిన్న ఫ్లాట్‌లో వుండటానికీ, మిషనరీ హాస్పిటల్ నర్సు ఇరవై నాలుగ్గంటలూ ఎటెండవడానికీ, ఏర్పాటు చేసి, ఇతని బాగోగులు చూస్తున్నారు.

"కేసుల వివరాలు విన్నారుగా. వీళ్ళ అనా రోగ్యాలకీ, మరణాలకీ, ఎవరు, ఎంత వరకూ బాధ్యులు? అదీ చెప్పాల్సిన ఎనాలిసిస్."

"ఛీజ్ తినండి. మెదడు షార్ప్‌గా పని చేస్తుంది." అనేసి, జావెద్ ఫ్రెంచ్ విండో లోంచి, బాల్కనీలోకి వెళ్ళి, సముద్రం వైపు సాలోచనగా చూస్తూ నిలబడ్డాడు. అందరం కాసేపు ఛీజ్ ముక్కలు తిన్నాం.

"వన్ బై వన్ ఆన్సర్ చేద్దాం. నంబర్ వన్ ఎవరు ఎనలైజ్ చేస్తారు?" అంది సీమ.

"నేను", అని మొదలెట్టాడు సీతాపతి.

"అరుంధతి నాకు కజిన్. మ్యూజిక్ కాలేజీలో వుద్యోగం చేసేది. మధుబాబు చాలా అందగాడు. హెల్త్‌ప్రాబ్లం గురించి తెలిసి కూడా, అరుంధతి ఇష్టపడే పెళ్ళి చేసుకుంది. అతని నస చాలా ఓర్పుతో సహించేది. కొడుకు లిద్దరూ తండ్రి ప్రవర్తనకి విసిగిపోయి, తల్లిని వేరే వెళ్ళిపొమ్మనేవారు. కాని అరుంధతి సమా జానికి కట్టుబడి వున్న స్త్రీ. "మీరు పై దేశాల్లో వున్నారు. నేనేమైనా మీతో నేరం చెప్పానా? నా అవస్థ లేవో నేను పడతాను - మీరేం కలుగ జేసుకోకండి." అని ఖచ్చితంగా చెప్పేసింది. మధుబాబు అస్వస్థతలన్నీ ఇన్నేళ్ళూ భరించి, కాపాడుకుంటూ వచ్చింది. భర్త ఆవిడ జీవితంలో ముఖ్యమైన మనిషి. అతని తోటి సహజీవనంలోనే ఆమెకి సమాజంలో గౌరవం లభిస్తుంది. అందుకే భర్తని ఆరోగ్యవంతుడిని చేయడానికి శాయశక్తులా ప్రయత్నిస్తుంది. సఫలీకృతురాలవుతుంది కూడా. వివాహ వ్యవస్థ ఇంకా బలంగా కొనసాగుతోందంటే అరుంధతి వంటి స్త్రీలే కారకులు. మధుబాబు కోలుకుని ఇంటికి సంతోషంగా వెళ్తాడు అని నా ఉద్దేశం. నస కూడా తగ్గవచ్చు. చని పోయిన వాళ్ళ లిస్టులో అతను వుండడు." చెప్పడం అయిందన్నట్లు, సీతాపతి జావెద్ వైపు చూశాడు.


కిటికీ వేపు వీపు పెట్టి, చేతులు కట్టుకుని, తల ఒక పక్కకి వంచి, అంతా విన్న జావెద్ చిరునవ్వు నవ్వాడు. ఆ నవ్వులోని ప్రశంస అందరికీ అర్థమయి, సీతాపతికి షేక్‌హాండ్ ఇచ్చి, అతన్ని అభినందించాం. ఒక నిముషం ఆగి సీమ మొదలెట్టింది.

"సీతాపతిని పెళ్ళి చేసుకోడానికి ముందు నాకు ఉషాపాటిల్ తమ్ముడు దీపక్ పాటిల్‌తో చిన్న ప్రేమ వ్యవహారం వుండేది. సీతాపతికి ఈ విషయం తెలియదనుకుంటా," అని అతని వంక చూసింది. తెలుసన్నట్లు బుర్రవూపాడు సీతాపతి. మేము కొంచెం ఆశ్చర్యంగా వాళ్ళ ప్రక్క చూసాము. మా మీటింగ్‌లో ఒకసారి అందరమూ మా గత జీవితాల గురించి ప్రస్తావించకూడదని నిర్ణయించుకున్నాము. మా, ఈ, వివాహాలు ఎంత పటిష్ఠమైనవంటే, ఎవరికీ గతంలో జరిగిన ప్రేమ వ్యవహారాలు కానీ, విడాకుల వివరాలు కానీ తెలుసు కోవాలనే ఔత్సుకత వుండేది కాదు. మన జీవితం ఇప్పుటినుండీ మొదలు', అనే ఒకే ఒక మాటకి కట్టుబడి, అంతా వుండిపోయాం. అందుకేనేమో ఇంత హాయిగా నవ్వుకోగలుగు తున్నాము. సీతాపతికి సీమ గతం గురించి తెలిసి కూడా ఏమీ కలతచెందకపోవడానికి కారణం ఈ కమిట్‌మెంటే కాబోలు.

"థేంక్స్ ఫర్ ది సపోర్ట్", అని సీమా కొనసాగించింది.

"నేను అప్పుడు టీనేజర్‌ని. దీపక్ నన్ను వెంట తిప్పుకుని రెస్టారెంట్స్‌కీ, షోస్‌కీ తీసు కెళ్తూండేవాడు. కానీ, ఫ్రెండ్స్ ఎవరికీ కనీసం 'మై గర్ల్' అని కూడా పరిచయం చేసేవాడు

# శంకరాభరణం శంకరశాస్త్రి మరి లేరు!



ప్రముఖ నటుడు జె.వి.సోమయాజులు ఏప్రిల్ 27వ తేదీ మృతి చెందారు. 'రారా కృష్ణయ్య' చిత్రంతో ప్రారంభమైన ఆయన సినీ జీవితం 'శంకరాభరణం' సినిమాతో అనూహ్యమైన మలుపు తిరిగింది. అప్పటి వరకూ కొన్ని వందల నాటకాల్లో పాత్రల్ని పలు ప్రదర్శనలిచ్చినా, శంకరాభరణం సినిమాలో శంకరశాస్త్రి పాత్రకొచ్చినంత పేరు ప్రఖ్యాతులు ఆయనకు రాలేదు. ఆ సినిమా తెలుగుతో పాటు పలు భాషల్లోకి అనువదించబడి అక్కడ కూడా పలువురి ప్రశంసలందుకోవడం సోమయాజులు ప్రతిభకు తార్కాణం. వెండితెరమీదకొచ్చిన తొలి నాళ్ళలోనే ఇంతమంది ప్రశంసలకి పాత్రుడైన ఆ వృద్ధ నటుడెవరబ్బా అంటూ ఆగాలు తీయడం ఇతర సినీ నిర్మాతల వంతయింది. ఆయన ఏ పాత్ర చేసినా పాత్రలో లీనమై నటించేవారు. అప్పటి నుంచి సోమయాజులు సినిమాలతో పాటు పలు టీ.వీ. సీరియల్స్‌లో కూడా నటించి వివిధ పాత్రల ద్వారా ఆంధ్రదేశంలోని ప్రతి కుటుంబంలోనూ ఒక సభ్యుడయ్యారు. 1928 జూలై 30వ తేదీన జన్మించిన సోమయాజులుకి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. గుండె, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతూ హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రిలో తుది శ్వాస విడవడంతో, చిత్ర పరిశ్రమ ఒక గొప్ప నటుడిని కోల్పోయినట్లయింది. ఆయన మరణం పట్ల అన్ని రంగాల ప్రముఖులు తమ సంతాపాన్ని తెలియజేసారు.

---

కాదు. ఒక మోస్తరు మనిషి. కొన్నాళ్ళకీ, నాన్ కమిటబుల్ లవ్ అంటే మొహం మొత్తి నేనే విత్‌డ్రా అయిపోయాను. కొత్తలో తలగడలు బాగానే తడిపాను. తర్వాత, చదువూ, రీసెర్చీ. వీటిలో పడి అన్నీ మర్చిపోయాను."

"దీపక్‌తో తిరుగుతున్న సమయంలోనే ఉషని సుబ్బా ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. ఉష చాలా తెలివైనది. ఎన్ ఎఛీవర్, విత్ ఎన్ ఇండిపెండెంట్ నేచర్. పెళ్ళయినా కూడా 'పాటిల్' అన్న పేరు మార్చుకోలేదు. సుబ్బా ఇలాంటివి పెద్దగా పట్టించుకునేవాడు కాదు. వైజాగ్ వచ్చాక వాళ్ళతో కాంటాక్ట్ పోయింది. ఇప్పుడు ఉష ప్రవర్తన గురించి వింటూంటే, నాకు దీపక్ స్వభావం గుర్తుకొస్తోంది. ఉషకి కూడా వివాహ వ్యవస్థ మీద నమ్మకం లేదనుకుంటాను."

"అందుకే ఎక్స్‌ట్రా మేరిటల్ ఎఫైర్‌ని అంత తేలిగ్గా తీసుకోగలుగుతోంది. సుబ్బాకి విషయం తెలిసి డైవోర్స్ అడిగినా కూడా 'వై బాదర్?' అని వుంటుంది." అని సీమా జావెద్ వైపు చూసింది. జావెద్ పెదిమలు బిగించి 'యస్' అన్నట్టు తలాడించాడు. సీమ మళ్ళీ చెప్పడం మొదలెట్టింది. "మేరేజస్ ఆఫ్ కన్వీనియన్స్‌లో ఇలాంటివి చూసీ చూడనట్టు వూరుకుంటారు కొంతమంది. కానీ సుబ్బాకి ఉష ప్రేమ కావాలి. నాట్ దిస్ ఫాల్స్ మేరిటల్ బాండ్. బంధువులు 'ఏమిటీ' అని అడిగేసరికి అతనికి తన జీవితంలోని ప్రేమ రాహిత్యం అర్థం అయివుంటుంది. జీవితం మీద ఆశ కూడా నశించి వుంటుంది. ఈ రోజు చనిపోయివుంటాడు," అని గంభీరంగా ముగించింది సీమ.

జావెద్ సీమ కుర్చీ వెనక నిలబడి, రెండు చేతులూ సీమ భుజాల మీద వేసి, ఒక నిముషం నిలబడ్డాడు. సీమ కళ్ళనుండి రెండు నీటి బొట్లు రాలాయి. అందరం కాసేపు నిశ్శబ్దంగా వుండిపోయాము.

"చాలా మంది పిల్లలకోసమే మెరిటల్ బాండ్ నిలుపుకుంటారు," అన్నాడు సూరజ్. అంతా దృష్టి అతని వైపు మళ్ళించాం.

"భార్యా భర్తల మధ్య దూరం ఎప్పుడో ఏర్పడిపోయివుంటుంది. పిల్లలు రెక్కలొచ్చి ఎగిరిపోయాక, మిగిలిన శూన్యాన్ని వీళ్లొక రణరంగంగా తయారుచేసుకుంటారు. సైలెంట్ వార్‌ఫేర్, కమ్యూనికేషన్ వుండదు. వాళ్ళ జీవితాలకి లక్ష్యం పిల్లలను స్థిరపరచడమే. హరనాథ్ కూతురికి పెళ్ళి అయి వెళ్ళిపోయాక, ఇక పర్పజ్ పోయి నిరాశ చెందివుంటాడు. భార్య ఎప్పుడూ 'కబర్డ్' వైపే ఆవిడకి కావలసిన నగా, నట్రా, మిగతా హంగులూ, ఇవన్నీ ఎప్పుడో ఏర్పరిచేశాడు. అందులోనే ఆమెకి ఆనందం. ఒక విధంగా, ఈ పరిస్థితిని కల్పించింది స్వయంగా హరనాథే. కాస్త ప్రేమగా చూసుకునే కూతురు పెళ్ళయి వెళ్ళిపోవడంతో, ఇక భార్యతో సహజీవనం కల్ల అనుకుని ఉంటాడు. బంగారు గాజులతో నిండివున్న భార్య చేతిని తన చేతిలోకి తీసుకుని నగలన్నీ ఎప్పుడూ వేసుకునే ఉండు అని ప్రాణం వదిలేసుంటాడు..."

సూరజ్ డ్రమెటిక్‌గా తన ఎనాలిసిస్ ముగించాడు. "ఎస్ హీ డైడ్ దిస్ మార్నింగ్" అని కన్ఫర్మ్ చేశాడు జావేద్.

"రారాజు గారి కథలు చదువుతూ ఉంటాను. చాలా బాగా రాస్తారు. ఆయన భార్యని ఒకసారి నా దగ్గరికి ఏదో గైనిక్ ప్రాబ్లం ఉందని తీసుకు వచ్చారు."

"ఆయన అభిమానిని అని తెలిసి, మర్నాడు ప్రత్యేకంగా ఆయన కథల సంపుటి తెచ్చిచ్చారు. భార్య చాలా పెడసరం మనిషి. ఎందుకీ కథలూ, కాకర కాయలూను. డబ్బులేంరావు. శ్రమ దండగ అనేసింది. ఆయన ఇంత పేరు గల మనిషీ. మొహం వేలాడేసుకొని వెళ్ళిపోయారు. నాకు చివుక్కుమనిపించింది."

"మూడొంతులు ఈ బైపాస్ అయ్యాక కోలుకుని, భార్య నిజస్వరూపం తెలిసింది కాబట్టి ఇక మీదట రచనల ద్వారా తను ఎంత సంపాదించగలరో నిరూపిస్తారనుకుంటాను. ఆ సంపాదన నగలకివ్వరు. కూతురికి ఆపరేషన్ ఖర్చుకూడా ఇచ్చేస్తారు. హీ విల్ లీవ్, ఇఫ్ ఓన్లీ టు ప్రూవ్ ఎపాయింట్" అన్నాను.

"గుడ్ ఎనాలిసిస్ జాన్. రేపు థియేటరుకి

తీసికెళ్ళే ముందు, నువ్వే నా భార్యవీ, ఎడ్మైరర్‌వీ అని చెప్తాను. ఇట్ విల్ మేక్ హిమ్ ఫీల్ బెటర్. పేషంట్ సంతోషంగా ఉంటే సర్జరీ సక్సెస్‌ఫుల్ అవుతుంది" అన్నాడు జావేద్.

జావేద్ నన్ను పూర్తి పేరుతో ఎప్పుడూ పిల వడు. అతను జాన్ అన్నప్పుడల్లా నా వళ్ళంతా పులకరించిపోతుంది. ఈ రోజు ఈ ప్రశంస తోడై, నామనసు ఇంకా ఉప్పొంగింది.

ఛీజ్ పక్కకి తోసి, సూర్యప్రభ అందర్నీ ఒకసారి కలియజూసి, నా దగ్గర చూపు ఓ క్షణం నిలిపి, సముద్రం వైపు దృష్టి సారించి, మెల్లగా మొదలెట్టింది. "నీల్ నాకు కలకత్తాలో వున్నప్పుడు తెలుసు. పాకిస్థాన్‌లో ఇళ్ళూ వాకిళ్ళూ, అన్నీ పోగొట్టుకొని రెఫ్యూజీస్‌గా వచ్చిన జమీందారీ కుటుంబం వాళ్ళది. నీల్ ఒక సెల్ఫ్‌మేడ్ మేన్. చాలా కష్టపడి పైకొచ్చాడు. ఆస్తీ, అంతస్తూ, వీటి కోసం పెళ్ళి చేసుకున్నాడు. అయిదేళ్ళ తర్వాత ఆమెకీ సంగతి అర్థమై, విడిచివెళ్ళిపోయింది. తమ జాయింట్ ఎకౌంట్‌లో వున్న డబ్బంతా తీసుకొని ఇంకో మగాడితో వెళ్ళిపోయిందని అందరికీ చెప్తాడు."

"జావేద్ అన్ని కేసుల వెనకా స్త్రీ ఉందని చెప్పాడు. ఈ ఒక్కకేసులో తప్ప. ఇందులోని స్త్రీని నేనే. నీల్ కుటుంబంతో వున్న పరిచయం మూలంగా నేనే ఫ్లాటూ, నర్సూ అవీ ఏర్పాటు చేశాను. ఎవరో తెలిస్తే అంగీకరించడని, గుప్తంగా ఉంచాను. ఇది పూర్తిగా మానవతా దృక్పథంతో చేసిన పని. స్నేహం ఒకటే నా మోటివ్. ఇందులో ఎనాలిసిస్‌కి గానీ, ఇంక దేనికీ గానీ ఆస్కారం లేదు. ఇట్ ఈజ్ టూ సింపిల్. నీల్ రికవరై కలకత్తా తిరిగి వెళ్ళే దాకా దయచేసి ఈ విషయం అతనికి తెలియనివ్వకు జావేద్" అంది సూర్యప్రభ.

జావేర్ బాల్కనీలో మళ్ళీ చేతులు కట్టుకుని నిలబడ్డవాడు, లోపలికి వచ్చి నా పక్కన కుర్చీలో కూర్చొని నా చేయి తన చేతిలోకి తీసుకున్నాడు. ఆ స్పర్శకి నా చేయి చిన్నగా కంపించింది.

"సూర్యప్రభకి ఈ రోజు అత్యంత ప్రియమైన స్నేహితురాలు అని బిరుదిద్దాం! ఏమంటారు?" అన్నాడు. అంతా అవునన్నట్లు తలూపాం. నేను మరీను.

"అయితే డిన్నర్ సూర్యప్రభదేనా?" అన్నాడు సీతాపతి.

జావేద్ చేయి నా చేతి చుట్టూ మళ్ళీ బిగుసుకుంది. సముద్రపు లోతులు కళ్ళల్లో ప్రతి బింబిస్తూ ఉంటే, జావేద్ చెప్పడం మొదలెట్టాడు.

"ఒక వివాహం సక్సెస్ అవాలంటే భార్యాభర్తల మధ్య ఫ్రెండ్‌షిప్ చాలా ముఖ్యం. ఒక్కొక్కప్పుడు దంపతులు ఒకే రూఫ్ కింద నివసించలేకపోయినప్పుడు, విడిపోయి స్నేహితులుగా మారే అవకాశం కల్పించుకోవడం మంచిది. నీల్ విషయంలో అతని భార్య, కలిసుండి అతనిలోని అవలక్షణాలు ఎల్లకాలం ఎత్తి చూపిస్తూ గడిపే కన్నా, విడిపోయి, అతని మంచిని వెలికి తీయడం మంచిదని వెళ్ళిపోయింది. అతని ఒంటరితనం, ఏ స్త్రీతోనూ ఎడ్జస్టు అవలేని స్వభావం, పార్టిషన్ వల్ల అతని మనసుపై పడిన ముద్రా, అభద్రతా భావం, ఇవన్నీ అర్థం చేసుకుని, ఇక్కడ ఎవరూ కేర్ తీసుకోవడానికి లేరని, ఈ ఏర్పాట్లన్నీ చేసింది నీల్ భార్యే. సూర్యప్రభ నీల్‌కి కాదు, అతని మొదటి భార్యకి మంచి స్నేహితురాలు. అందుకే ఈ విషయం గోప్యంగా ఉంచింది. కానీ నీల్ మొదటి భార్యని సూర్యప్రభ కన్నా మంచి సన్నిహితురాలు అని చెప్పుకోవచ్చు. అసలివాళ న్యాయంగా డిన్నర్ ఆమే ఇవ్వాలి" అని ఆగాడు జావేద్.

"ఎలా? ఆమెవరో మనకి తెలియదే!" అన్నాడు సూరజ్.

"ఇంత సీక్రెసీ మెయిన్‌టెయిన్ చేసిన సూర్యప్రభ మనకి చెబుతుందా?" అంది సీమ.

"నేను చెప్పగలను" అన్నాడు జావేద్. ఎనిమిది కళ్ళు అతనివైపు కుతూహలంగా చూశాయి.

"జాన్, ఇవాళ డిన్నర్ మనింట్లో ఏర్పాటు చేద్దామా? నీ ఫేమస్ ఫిష్ కర్రీ వండుదువు గానీ. నీల్‌ని మనింట్లో స్పేర్ బెడ్‌రూంకి మార్చేయమని హాస్పిటల్లో చెప్పి వచ్చాను. ఈ పాటికి వచ్చి, మనందరినీ మీటవడానికి ఎదురు చూస్తూ ఉంటాడు. ఆ మలయాళీ అమ్మాయి కన్నా, నువ్వే ప్రెటియర్ నర్సువి. ఏం?" అన్నాడు జావేద్.

అప్పుడు ఎత్తాను నా కళ్ళు. వాటి నిండా నీళ్ళే.

ఆ కన్నీటి మసకలో జావేద్ హాలంతా నిండిపోయిన ఒక పొగమంచులా కనిపించాడు.

ఇంటికి వెళ్తుంటే అడిగాను "ఎలా తెలుసుకున్నావు?"

"నాకత్యంత ప్రాణప్రదమైన నా జాన్, ఒక స్నేహితుడి ప్రాణం కాపాడాలని ఆరాట పడుతుంటే, ఆ మాత్రం తెలుసుకోలేనా?" అన్నాడు జావేద్.

"నీకు ముందే చెప్పాల్సింది" అన్నాను.

"ఇప్పుడేం కొంప మునిగిందా?"

"నా మనస్సు విందిగా" అన్నాడు జావేద్

జావేద్ సృష్టించిన ఈ థర్డ్ డైమన్షన్ వల్ల, మా క్లబ్ పేరు 'జాసూసీ 3' అని మార్చేయాలేమో! అప్పుడే మాకు కూడా మనసుతో వినడం వస్తుంది! ❋

